RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 13 శనివారం సంపుటి : 28 సంచిక : 10


2లో

## సబ్ కలెక్టర్ మీనా తో బేటి అయిన గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా

## అట్టహాసంగా నూతన ఇన్చార్జి ల పరిచయ వేదిక

### - గెలుపు లక్ష్యంగా పనిచేద్దామన్న విజయసాయిరెడ్డి





అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లా లోని సంతనూతలపాడు, కొండపి నియోజకవర్గ నూతన ఇన్చార్జి లుగా నియమితులైన మంత్రులు మేరుగ నాగారుకజన, ఆదిమూలపు సురేష్ పరిచయ వేదిక ఒంగోలు విష్ణుప్రియ కన్వెన్షన్ హాల్ నందు శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు.రాజ్యసభ సభ్యులు,వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ 2లో

## ఎమ్మెల్యే కేపీ కి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన

# విద్యుత్ శాఖ అధికారులు



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం శాసన సభ్యులు కెపి నాగార్జున రెడ్డి ని కలసి విద్యుత్ శాఖ అధికారులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో మార్కాపురం విద్యుత్ శాఖ ఎడిఈ సియ్యా నాయక్, తర్లుపాడు ఎఈ హనుమా నాయక్,మార్కాపురం రూరల్ ఎఈ సుబ్బారాయుడు, కాంట్రాక్టర్ దేవిరెడ్డి విజయభాస్కర రెడ్డి ఉన్నారు.

## భవిష్యత్తు గ్యారెంటీ తో దూసుకుపోతున్న

### కందుల విష్ణు్ రెడ్డి


2లో

## వివేకానందుని ఆశయాలను కొనసాగించాలి

### - బీజేపీ నేత పీవీ



అగ్ని న్యూస్,మార్కాపురం:భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయం లో వివేకానంద జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నాయకులు, వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు మాట్లాడుతూ భారతీయులు వివేకానంద అడుగు 2లో

## నెహ్రూ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



అగ్ని న్యూస్, తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు లో గల హిందూ పాఠశాలలో స్వామి వివేకానందుని విగ్రహానికి విగ్రహదాతలు పార్లపల్లి గాలయ్య కుమారులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన తర్లుపాడు విద్యాశాఖ అధికారి అచ్యుత సుబ్బారావు మాట్లాడుతూ రామకృష్ణ మఠం స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేసి ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించారాని ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించింది అని అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యూత్ అధ్యక్షులు పుల్లయ్య,ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ, ఏపీయం పిచ్చయ్య, విగ్రహదాతలు పార్లపల్లి ప్రసాద్పార్లపల్లి సుధాకర్, అడ్వకెట్ మల్లికార్జున రెడ్డి, వాసవి క్లబ్ మహిళలు కొప్పరపు రత్తమ్మ, సురే సువర్ణ, పెరుమాళ్ళ క్రిష్ణవేణి,రోహిత్ సిసి సాయి,గాయం లక్ష్మీ రెడ్డి,వెంకట రమణ, సత్యనారాయణమ్మ పాల్గొన్నారు.

పంతులు మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## సబ్ కలెక్టర్ మీనా తో బేటి అయిన గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా

అగ్ని న్యూస్, మార్కాపురం: గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు శుక్రవారం మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ను మర్యాదపూర్వకంగా కలిశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో మీనా ను కలిసి పుష్పగుచ్చం అందచేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు సబ్ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి మాట్లాడుకున్నారు. సబ్ కలెక్టర్ రాహుల్ మీనాని కలిసిన వారిలో గిద్దలూరు నియోజకవర్గ నాయకులు నెమలిదిన్నె చెన్నారెడ్డి, అర్ధవీడు మాజీ ఎంపీపీ రవికుమార్ తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా నూతన ఇన్చార్జి ల పరిచయ వేదిక

విజయసాయి రెడ్డి,జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి,దర్శి నియోజకవర్గ ఇన్చార్జి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల కార్యకర్తలు, నాయకులతో విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## భవిష్యత్తు గ్యారెంటీ తో దూసుకుపోతున్న

అగ్ని న్యూస్, పొదిలి: పొదిలి 11 వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విష్ణుష్ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, మహిళలకు విశేషమైన పథకాలు మహాశక్తి,దీపం వంటి పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలకుపైగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. చిన్నారులను ఎత్తుకొని ముద్దాడుతు..ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరిస్తు విష్ణుష్ రెడ్డి, ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇమాంసా,ముల్లా ఖుద్దుస్, శామంతపూడి నాగేశ్వరరావు,వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని ఆశయాలను కొనసాగించాలి

జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. దేశంలోని యువకులందరూ వివేకానందున్ని ఆదర్శంగా తీసుకొని ఇనుప కండరాలు ఉక్కు నరాలు లా దృఢంగా తయారవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ నాయకులు నాగరాజు, అల్లి ఆకుల సుబ్బారావు, సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి, సింగరి సత్యం, మిరియాల వాసవి ప్రియ,ఎస్సీ మోర్చా నాయకులు చింతల నాసరయ్య, ఏడుకొండలు, నాగేశ్వరరావు, డిఎం భాష, సిహెచ్ రంగనాయకులు, డి. కాశీనాథ్ పాల్గొన్నారు.

## వివేకానందుని బాటలో నడుద్దాం - ఏబీవీపీ



అగ్ని న్యూస్,ఒంగోలు: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో స్వామి వివేకానంద సెంటర్ లోని వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విభాగ్ కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఎంతో ఆదర్శమని, పర స్త్రీని తల్లిగా పూజించే సమాజం విశ్వంలో ఏదైనా ఉంది అంటే అది కేవలం భారతదేశమని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని తెలియజేశారు. ఏబివిపి నిరంతరం స్వామి వివేకానంద ఆశయాలను సాధించడం కోసం వివేకానందుని మాట ఏబివిపి బాటగా దేశ అభివృద్ధి కోసం పని చేస్తూ విద్యార్థులలో జాతీయ భావాలను పెంపొందించి విద్యార్థులను దేశ భక్తులు గా తీర్చిదిద్దడంలో ఏబివిపి నిమగ్నమై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అంకిరెడ్డి, అయ్యప్ప,ఆదిల్, సుదర్శన్, గురునాథ్, పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు మద్దతు తెలిపిన జనసేన నాయకులు



అగ్ని న్యూస్, కంభం: మండలంలోని కందులాపురం సెంటర్ నందు అంగన్వాడీ టీచర్స్ చేస్తున్న దీక్ష శిబిరం నందు 31 వ రోజు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు ఉద్యమంలో పాల్గొని వారికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ సమస్యల పరిష్కారం కొరకు పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు తెలియపరిచి,పార్టీ మ్యానిపెస్టో లో పొందు పరిచే విధంగా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. మీ సమస్యలు పరిష్కారం కొరకు అంగన్వాడీ టీచర్స్ రాష్ట్ర ఉద్యమ కమిటీ నాయకులు మంగళగిరి లోని జనసేన పార్టీ కార్యాలయం లో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ను కలవమని కోరారు.కార్యకర్తలపై ఎస్మా ఎత్తివేయాలని,జీవో 2 నెంబర్ను రద్దు చేయాలని, ప్రభుత్వం అంగన్వాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని మండల జనసేన పార్టీ అధ్యక్షులు తాటిశెట్టి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో కంభం మండల అధ్యక్షుడు తాడిశెట్టి ప్రసాద్, బెస్తవారపేట మండల అధ్యక్షుడు ముంతల మధు సుదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దమ్ము తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

## 35 వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ



అగ్ని న్యూస్,మార్కాపురం: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి కందుల వసంతమ్మ, పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి మార్కాపురం పట్టణంలోని 35 వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు మర్రి ఝాన్సీ రాణి, సునీత,35 వార్డ్ తెలుగు మహిళలు,పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - డాక్టర్ రోహిల్ నాయక్



అగ్ని న్యూస్,పెద్దారవీడు: ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ రోహిల్ నాయక్ తెలిపారు.మండలంలోని పుచ్చకాయ పల్లె గ్రామంలో మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో డెంగ్యూ కేసులు నిర్ధారణ అయినందున మెడికల్ క్యాంప్ నిర్వహించారు. వైద్య సిబ్బంది గ్రామములో ఇంటింటికి తిరిగి నీటి తొట్లనుఇంటి పరిసర ప్రాంతాలను పరిశీలించి దోమల నివారణ చర్యలను పాటించాలని ప్రతి శుక్రవారము డ్రై డే కార్యక్రమంలో భాగంగా దోమల లార్వా సర్వే నిర్వహించాలని నీటి తొట్లను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాల్లో దోమలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో దోమల నివారణ మందులు పిచికారి, దోమల నిల్వ ఉన్న ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంప్ నందు నలభై ఐదు మందికి అనేక వ్యాధులకు చికిత్స అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డా రోహిల్ నాయక్ సబ్‌యూనిట్ ఆఫీసర్ పి నాగేంద్ర రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ నారాయణ, ఏ ఎన్ యం ఆశ పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చేందుకు శక్తి మేర పనిచేయాలి

### - టీడీపీ నాయకులు కందుల



అగ్ని న్యూస్,పొదిలి: పార్టీని అధికారంలోకి తేచ్చేందుకు శక్తి మేర పనిచేయాలని మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కోరారు.పట్టణంలోని 13,14,15 వార్డుల బూత్ కమిటీ వార్డ్ కమిటీ సభ్యులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునిపూడి భాస్కర్ ఇంట్లో మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ కమిటీలు, వార్డు కమిటీలు ప్రతి ఇంటిని సందర్శించాలని రాబోయే ఎన్నికలకు వచ్చే రెండు నెలలు చాలా కీలకమని కష్టపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, ఖుర్దుస్ ,భాస్కర్, కాశిరెడ్డి వార్డ్ కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## ప్రపంచానికి భారతదేశ ఆధ్యాత్మిక విలువలు నేర్పిన వ్యక్తి స్వామి వివేకానంద



అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రపంచానికి భారతదేశ ఆధ్యాత్మిక విలువలు నేర్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని కిట్స్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య తెలిపారు.స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని నిర్వహించిన నేషనల్ యూత్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి పాల్గొని ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.బాల్యం నుంచే ఆటలలోను, చదువులోనూ చురుకుగా ఉండేవాడని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌పి అనిల్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ జాగృతికి విశిష్ట కృషి చేసిన వ్యక్తి యోగి వివేకానంద అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, ఏవోబి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు డాక్టర్ జెవి అనిల్ కుమార్ , పి. రామ్మోహన్,కే రాముడు, కే కిషోర్ బాబు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.







## రానున్న నెల రోజులు చాలా కీలకం - కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం: రానున్న నెల రోజులు చాలా కీలకమని మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తెలిపారు. మండలం లోని గజ్జలకొండ, నాయుడుపల్లి, పెద్ద యాచవరం పంచాయతీల బూత్ కమిటీ, గ్రామ కమిటీ సభ్యులతో ఆయన శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు ప్రతి ఇంటిని సందర్శించాలని రాబోయే ఎన్నికలకు వచ్చే నెల రోజులు చాలా కీలకమని ప్రతి ఒక్కరూ తమ శక్తి మేర పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి ,తర్లుపాడు అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, జంకె రమణారెడ్డి, కాశిరెడ్డి వెంకటేశ్వర్లు నారాయణరెడ్డి,ఆయా పంచాయతీ ల బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకం




అగ్ని న్యూస్,మార్కాపురం: స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకమని జార్జి కళాశాల కార్యదర్శి ఆది మూలపు విశాల్ తెలిపారు.స్థానిక డాక్టర్. శ్యామ్యూల్ జార్జ్ఇంజనీరింగ్ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు.కళాశాల ప్రాంగణం లోని స్వామి వివేకానంద విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ డాక్టర్ ఎం మస్తానయ్య పూల మాల తో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆయన జీవితం నుంచి విద్యార్థులు మంచి నడవడికను అలవరచుకోవాలి అని పిలుపునిచ్చారు. యువజన దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఆది సత్యనారాయణ, డేనియల్,విజయ బాబు,ఎన్ ఎస్ ఎస్ సురేష్ కుమార్, వివిధ విభాగాధిపతులు,అధ్యాపక అద్యాపకేతర సిబ్బందితోపాటు ఎన్ ఎస్ ఎస్ వాలెంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ గొప్పతనం,సంస్కృతి చాటేలా



# సనాతన ధర్మ గ్రామ ఏర్పాటు

అగ్ని న్యూస్, పొదిలి: దేశ గొప్పతనం,సంస్కృతి చాటేలా సనాతన ధర్మ గ్రామ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. మండలంలోని ఓబులక్క పల్లి గ్రామంలో కంచి కామకోటి ఆధ్వర్యంలో సనాతన ధర్మం గ్రామం ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ గొప్పతనాన్ని సంస్కృతిని చాటేందుకు ఈ సనాతన ధర్మ గ్రామం ఏర్పాటయిందని అన్నారు భారతదేశంలోని అనేకమంది హిందూ సంస్కృతిని కాపాడేందుకు స్వచ్ఛందంగా వచ్చి ఏర్పాటుచేసిన ఈ సనాతన ధర్మ గ్రామం ఇండియాలో అనేక చోట్ల ఉన్నదని దీనిని ,దీని గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.




# అథ్లెటిక్ క్రీడాకారిణికి ఆర్థిక సహాయం

అగ్ని న్యూస్,మార్కాపురం:మండలంలోని నాయుడు పల్లి గ్రామానికి చెందిన ఒంటేరు శ్రావణి అథ్లెటిక్ క్రీడాకారిణికి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ క్రీడాకారిణి చిన్నప్పటినుంచి ఎన్నో పథకాలు సాధిస్తు ఉండడంతో చిన్నప్పుడు నుంచి తన తల్లిదండ్రులు క్రీడల్లో ప్రోత్సహిస్తూ వచ్చారు. దాతల సహకారంతోనే ఎన్నో పథకాలు ఎన్నో మెడల్స్ సాధించగలిగింది. పదవ తరగతి వివేకానంద స్కూల్లో, ఇంటర్ రెడ్డి మహిళా కళాశాల లో విద్యనభ్యసించింది. ఈ మధ్యకాలంలో తన తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి చాలా దయనీయంగా ఉందని ఇప్పుడు తను పీటి మాస్టర్ గా ట్రైనింగ్ తీసుకుంటున్నానని తన మెస్ ఫీజు కూడా కట్టు కోలేని స్థితిలో ఉన్నానని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ గుంటక వనజాక్షి ని కలిసి తనకు సహాయం చేయమని అభ్యర్థించింది. ఆమె అభ్యర్థనకు స్పందించిన మానవతా మార్కాపురం శాఖ వారు తమ శాఖ సభ్యులు అల్లంపల్లి ప్రదీప్ 5,000 రూపాయలు, శ్రీలత 4,000రూపాయలు ఆమెకు ఆర్థిక సహాయం అందజేశారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



అగ్ని న్యూస్,మార్కాపురం:పట్టణంలోని తర్లుపాడు రోడ్డు ఏరియాలో అత్యవసర మరమ్మత్తులు దృష్ట్యా శనివారం ఉదయం 8:00 గంటల నుండి 10:00 గంటల వరకు సుమారు రెండు గంటల సమయం మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్, బాపూజీ కాలనీ, భగత్ సింగ్ కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ శాఖాధికారులు తెలిపారు.

# విద్యార్థులందరూ వివేకానందుని మార్గదర్శకంగా తీసుకోవాలి



అగ్ని న్యూస్,మార్కాపురం: విద్యార్థులందరూ వివేకానందుని మార్గదర్శకంగా తీసుకోవాలని శ్రీ వివేకానంద విద్యాపీఠం పాఠశాల కరస్పాండెంట్ దేవిశెట్టి చంద్రశేఖర్ కోరారు. ప్రధానోపాధ్యాయులు డీకే తాజుద్దీన్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి మహోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు సముద్రాల కోటేశ్వరావు, కోశాధికారి బొంతల వెంకట సుధాకర్ పాల్గొని వివేకానందుని జీవిత చరిత్రను తెలియచేసారు.



## కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి - బీజేపీ నాయకులు కృష్ణారావు



అగ్ని న్యూస్,మార్కాపురం: కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న సబ్సిడీ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు కోరారు.కేంద్ర ప్రభుత్వం సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం మార్కాపురం మండలం జమ్మనపల్లి గ్రామంలో వివిధ శాఖల వారు ప్రదర్శించిన డెమో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పొరుగు మందులు పిచికారి చేసే డ్రోన్ యంత్రాలకు కేంద్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ ఇస్తుందని 60 శాతం లోన్ సౌకర్యం కల్పిస్తుందని సమయం ఆదా అవుతుందని డబ్బులు ఆదా అవుతాయని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని కావున రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సంకల్పయాత్ర ప్రోగ్రాం మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ సైకం శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కె.వి.రమణారావు ఎస్సీసెల్ అధ్యక్షులు చింతల నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు



అగ్నిన్యూస్,మార్కాపురం: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం 9 గంటలకు నాయుడు బజార్ నందు ముగ్గులు పోటీలు నిర్వహించడం జరుగుతుందని స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ గుంటక వనజాక్షి తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 10000 రూపాయలు విలువ గల పట్టుచీర,ద్వితీయ బహుమతి 5000 రూపాయలు విలువగల పట్టుచీర, తృతీయ బహుమతి 2500 రూపాయలు విలువ గల పట్టుచీర ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆకర్షణీయమైన బహుమతులు అందజేయడం జరుగుతుందనీ , ఈ అవకాశం 100 మందికి మాత్రమే అని తెలిపారు. పాల్గొనదలచిన వారు ఆదివారం ఉదయం 8 గంటలకు నాయుడు బజార్ నందు వచ్చి ఎంట్రీ రుసుము 100 రూపాయలు చెల్లించి టోకెన్లు తీసుకోవాలని వివరాల కొరకు సెల్ 9948117107 ను సంప్రదించాలని కోరారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)